రాగం: శ్రీ

తాళం: ఆది

పిడికిట తలంబ్రాల పెండ్లికూతురు కొంత
పెడమరలి నవ్వీనె పెండ్లికూతురు

1. పేరుకల జవరాలె పెండ్లికూతురు పెద్ద
పేరులముత్యాలమెడ పెండ్లికూతురు
పేరంటాండ్ల నడిమి పెండ్లికూతురు విభు
బేరు కుచ్చ సిగ్గుపడీ పెండ్లికూతురు

2. బిరుదు పెండెము వెట్టె పెండ్లికూతురు నెర
బిరుదు మగని కంటె పెండ్లికూతురు
పిరిదూరి నప్పుడే పెండ్లికూతురు పతి
బెరరేచి నిదివో పెండ్లికూతురు

3. పెట్టెనే పెద్దతురుము పెండ్లికూతురు నేడె
పెట్టెడు చీరలుగట్టె పెండ్లికూతురు
గట్టిగ వేంకటపతికౌగిటను వడి
వెట్టిన నిధానమైన పెండ్లికూతురు